TIMES OF VARTHA (13-08-2025)12_times of varha main (13-2).qxd 8/14/2025 9:27 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ గురువారం, 14 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 15 పేజీలు 08 వెల : 6/-


## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల

# నియామకాలపై స్టే..

- ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమెర్ అలీఖాన్ల నియామకంపై సుప్రీం సంచలనాత్మక తీర్పు
- గవర్నర్ కోటా నామినేషన్లపై మధ్యంతర ఉత్తర్వు సవరణ
- మధ్యంతర ఉత్తర్వు మేరకు తీసుకున్న చర్యలన్నీ రద్దయినట్టేనన్న ధర్మాసనం
- భవిష్యత్ నామినేషన్లు తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టీకరణ
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



**న్యూఢిల్లీ:** గవర్నర్ కోటాలో తెలంగాణ శాసనమండలికి ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అమెర్ అలీఖాన్ల సభ్యత్వాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. గతేడాది ఆగస్టు 14న సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వును ధర్మాసనం తాజాగా సవరించింది. మధ్యంతర ఉత్తర్వు మేరకు తీసుకున్న చర్యలు ఏవైనా రద్దయినట్టేనని పేర్కొంది. మధ్యంతర ఉత్తర్వులోని.. 'తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధిస్తున్నాం..' అనే వాక్యాన్ని తొలగిస్తున్నట్లు తెలిపింది. దీంతో 2024 ఆగస్టు 16న ప్రొఫెసర్ కోదండరాం, అమెర్ అలీఖాన్లు ఎమ్మెల్సీలుగా చేసిన ప్రమాణ స్వీకారాలు రద్దయినట్టయ్యింది. గవర్నర్ కోటాకు సంబంధించి భవిష్యత్తులో జరిగే నామినేషన్లు సుప్రీంకోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. కోదండరాం, అమేర్ అలీఖాన్ల నామినేషన్ను సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్పై తాజాగా విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం మధ్యంతర తీర్పు ఇచ్చింది. వారు ఎమ్మెల్సీలుగా మండలిలో తిరిగి ప్రవేశించాలంటే మళ్లీ సిఫారసు చేయబడాలని జస్టిస్ విక్రమ్ నాథ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉండకూడదనే వాదనను తిరస్కరిస్తూ, 'అప్పట్లో పిటిషనర్ల పేర్లు తిరస్కరించినప్పుడు కూడా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగానే ఉన్నాయి..” అని ఆయన వ్యాఖ్యానించారు.



## భూధార్ కేటాయింపులపై దృష్టి సారించాలి

- మ్యుటేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి
- సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం
- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో అధికారులు స్వీకరించిన వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. లైసెన్డ్ సర్వేయర్లు సర్వే చేసిన తర్వాత కూడా రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటీ్ని చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాల్లో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందనే విషయాన్ని అధికారులు ఈ సందర్భంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈనెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆయన వారికి సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ కార్యదర్శి డీఎస్ లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# భట్టికి కెటిఆర్ సవాల్

### “దమ్ముంటే ఆరు గ్యారంటీలు అమలయ్యాయని గ్రామాల్లో చెప్పండి”

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటనపై కెటిఆర్ మండిపాటు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ద మ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒ క గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఆరు గ్యారంటీల అమలుపైన కాం గ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కెటిఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆ యన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏదై నా ఒక గ్రామానికి వెళ్లి ఆరు గ్యారంటీలు అమ లు చేశామని చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామం నుంచి వీళ్ళని తరిమి వేయకుంటే శా శ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు. గ్యారంటీ కార్డులు దాచుకోండి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ మోసాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ కొత్వాల్ గూడ ఎకో పార్క్ ఆలస్యంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టి రాజకీయాలు, ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థత వల్లే కొత్వాల్ గూడ ఎకో పార్క్ పనులు నిలిచిపోయాయని అన్నారు. రెండేళ్ల క్రితమే ఎకో పార్క్ మెజార్టీ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. హైదరాబాదీల కోసం నిర్మించిన అంతర్జాతీయ పార్క్ ఇది అని కేటీఆర్ అన్నారు. ఇప్పటి వరకు పార్క్ పనులు పూర్తి కాని పరిస్థితి నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. నగర ప్రతిష్ఠను పెంచే ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వ అశక్తత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిందని దుయ్యబట్టారు. నిస్సహాయ ప్రభుత్వ హయాంలో నిస్సహాయ పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని హిమాయత్ సాగర్ పక్కన 85 ఎకరాల్లో

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

### ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ-2025 జాబితాలో చోటు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రాష్ట్ర పరిశ్రమల, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ-2025' జాబితాలో శ్రీధర్‌బాబుకు చోటు లభించింది. తమ నాయకత్వంతో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ భారత్‌ను ఏఐ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తోన్న వ్యక్తులతో ఈ జాబితాను రూపొందించామని ఆ సంస్థ బుధవారం ప్రకటించింది. ఇందులో విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్రమంత్రులు అశ్వినివైష్ణవ్, పీయూష్ గోయల్ తదితర ప్రముఖులకు చోటు కల్పించినట్టు తెలిపింది. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్చేంజ్‌ను ప్రారంభించడంతోపాటు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో కీలకంగా వ్యవహరించినందుకు శ్రీధర్‌బాబును ఈ జాబితాలోకి ఎంపిక చేశామని అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ పేర్కొంది. అంతేకాక, తెలంగాణలో ఏర్పాటు కానున్న ఏఐ విశ్వవిద్యాలయం అంశంలో శ్రీధర్‌బాబు పాత్రను కూడా కొనియాడింది. కాగా, అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ జాబితాలో తనకు చోటు దక్కడంపై మంత్రి శ్రీధర్‌బాబు హర్షం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రోత్సాహం వల్లే ఈ ఘనత సాధ్యమైందన్నారు.

# నకిలీ ఓట్లు ఎలా వేస్తున్నారు..?

### 'ఓట్ల చోరీ'పై వీడియోతో రాహుల్ గాంధీ ప్రచారం



**న్యూఢిల్లీ :** ఓట్ల చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. నకిలీ ఓట్లు ఎలా వేస్తున్నారో వెల్లడించే కొత్త వీడియోను బుధవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విడుదల చేశారు. నిమిషం నిడివి కలిగిన ఈ వీడియోను విడుదల చేస్తూ.. మీ ఓట్లను దోచుకుంటున్నారు, మీ హక్కులను దోచుకుంటున్నారు, మీ ఉనికిని దోచుకుంటున్నారని పేర్కొన్నారు. బూత్ పర్ ఓట్ చోరీ అనే ట్యాగ్‌ను వీడియోకు జత చేశారు. ఇద్దరు వ్యక్తులు పోలింగ్ బూత్‌లోకి ప్రవేశిస్తుండగా.. మరో ఇద్దరు వ్యక్తులు వారిని ఆపి మీ ఓట్లు వేశామని చెబుతారు. అనంతరం అక్కడి ఎన్నికల అధికారికి దొంగ ఓటు వేసినట్టు చూపడం ఆ వీడియోలో కనిపిస్తోంది. ఈ వీడియోపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు.”మీ ఓటు హక్కును లాక్కోనివ్వకండి. ప్రశ్నలు అడగండి. సమాధానాలు డిమాండ్ చేయండి. ఓటు చోరీకి వ్యతిరేకంగా మీ గొంతుకను పెంచండి. రాజ్యాంగ సంస్థలను బీజేపీ కబంధ హస్తాల నుంచి విడిపించండి” అని ఎక్స్‌లో ప్రజలను కోరారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ సైతం ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా మీ స్వరాన్ని వినిపించాలని ప్రజలను కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా వర్షం

- శంషాబాద్‌లో విమానాల రాకపోకలకు అంతరాయం
- నేడు, రేపు భారీ వర్షాలు
- అల్పపీడనం, నైరుతి ప్రభావంతో 19వ తేదీ దాకా వర్షాలే

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. వాగులు, ఒర్రెలు పొంగిపొర్లాయి. చెరువులు అలుగు పోశాయి. వరద ధాటికి కొన్నిచోట్ల చెరువు కట్టలు, అలుగులు తెగిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లోని జనావాసాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. కొన్నిచోట్ల ఇళ్లు దెబ్బతిన్నాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో జనాలు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. పలుచోట్ల వరి, పత్తి పంట నీట మునిగింది. వరద ఉధృతికి వాగులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో మారుమూల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 12 మండలాల్లో 11 నుంచి 19 సెం.మీ మధ్య, 50 మండలాల్లో 6 నుంచి 11 సెం.మీ మధ్య, మూడు మండలాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదైంది. హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం పడింది. అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు ముందే హెచ్చరించడంతో జనం ఎక్కువగా ఇళ్లకే పరిమితమయ్యారు. యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలోని రుద్రవెల్లి-జూలూరు బ్రిడ్జి వద్ద, వలిగొండ మండలం సంగెం-బోల్లేపల్లి బ్రిడ్జి వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిపివేశారు. నల్లగొండ కలెక్టరేట్ సమీపంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం ఏర్పాటు చేసిన సెప్టిక్ ట్యాంకు.. వరద తీవ్రతకు ఓ పక్కకు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 14-08-2025



## ఘనంగా బోనాల పండుగ వేడుకలు..



.టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిది

అమ్మోరు తల్లి మా పిల్లా, పాపలను చల్లంగా చూడు.... పాడిపంటలు సంవృద్ధిగా అందించి మమ్మల్ని కరుణించి కాపాడు తల్లి అంటూ చిన్నగూడూరు ప్రజానీకం గ్రామదేవత అయిన ముత్యాలమ్మతల్లికి ప్రణమి ల్లారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని చిన్నగూడూరు ఆలయంలోని ముత్యాలమ్మతల్లికి ఘనంగా బోనాలను భక్తజనం సమర్పించారు. ఉదయం గ్రామదేవతలకు మహిళలు నీళ్లు పోసి అమ్మ వారిని అలంకరించి ప్రత్యేకత పూజలు నిర్వహించారు.అనంతరం చిన్నగూడూరు పురవీధుల గుండా మహిళలు అధిక సంఖ్యలో బోనాలను ఎత్తుకుని భారీ ప్రదర్శనను చేపట్టారు. డప్పు చప్పుల నడుమ పూనకాలు ఊగుతూ సంబరంగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని గుడి చుట్టూ ప్రదక్షణాలు చేసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుని తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ప్రదర్శనలో తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రతిబింబించాయి.మండలం లోని పలు గ్రామాల్లో గ్రామదేవతలకు భక్తులు శ్రావణమాసం బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడసోసైటి పెద్దలు గాడిపెల్లి నరసయ్య,గాడిపెల్లి వెంకన్న, సుధాగాని నగేష్, మండల కృష్ణ, వివిధ కులాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




పోక్సో కేసు లో నిందితునికి జీవిత ఖైదు, రూ. 3 లక్షల రూపాయలు జరిమానా విధిస్తూ, ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ట్ సెషన్స్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ పోక్సో కోర్ట్ జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ బుధవారం తీర్పునిచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లా సీసీసీకి చెందిన ఏడేళ్ల బాలుడు ఇంటి బయట ఆడుకొనుటుండగా, సిసిసీ చెందిన బబ్లు అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధిత కుటుంబం ఫిర్యాదుతో మంచిర్యాల పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు బబ్లును అరెస్ట్ చేశారు. చార్జ్ షీట్ ను కోర్టులో దాఖలు చేశారు. అనంతరం శుక్రవారం జడ్జి తీర్పు చెప్పారు. ఫోక్సో స్పెషల్ పిపి డా, ఏ రామ్ భావ్ వాదనలు వినిపించగా, అప్పటి ఎంక్వైరీ జి శ్రీనివాస్, ఎస్ఐపికే సీతారాములు ఏసిపి జైపూర్, మహమ్మద్ గౌస్ బాబా ఏసిపి మంచిర్యాల, సిడిఓ చంద్రమౌళి, అనుసంధాన అధికారి ఏం గోవిందరావులను సంబంధిత అధికారులు అభినందించారు.

## భారీ వర్షాల కారణంగా నేడు పాఠశాలలకు సెలవు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆగస్టు 14వ తేదీన జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ అన్ని యాజమాన్యాల క్రింద నిర్వహించబడుతున్న పాఠశాలలకు సెలవు ఇవ్వడం జరిగిందని, నిబంధనలు ఉల్లంఘించిన విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో సింగరేణి ఉద్యోగి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని బొక్కలగుట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి ఆర్కే 7 గనిలో విధులు నిర్వహిస్తున్న పట్టణానికి చెందిన సాయి వెంకటేష్ (27) మృతి చెందాడు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, ఆగస్టు 12న సాయి వెంకటేష్ తన ద్విచక్ర వాహనం టీజీ 19 0214 పై పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్లి తిరిగి వస్తుండగా బొక్కల గుట్ట గుట్ట వద్ద నేషనల్ హైవే రోడ్డు దగ్గర గల గాంధారి మైసమ్మ దేవాలయం వద్ద టిజి 18టి 1989 నెంబర్ లారీని దాని డ్రైవర్ జాగ్రత్తగా ఎలాంటి ఇండికేటర్స్ లైట్స్ వేయకుండా రోడ్డుమీద ఆపడంతో వెంకటేష్ తన ద్విచక్ర వాహనంతో లారీని ఢీకొట్టి, తీవ్ర గాయాలు పాలయ్యాడు. ప్రమాదంలో గాయపడిన వెంకటేష్ ను మంచిర్యాలలోని ప్రభుత్వాసుపత్రి చేర్చగా,చికిత్స పొందుతూ వెంకటేష్ మృతి చెందాడు. ఈ మేరకు మృతిని బావ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలి

### విద్యుత్ శాఖ ఏఈ రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :



వెంకటాపూర్ మండలం విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. వర్షాకాలంలో సంభవించే ప్రమాదాల పట్ల అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు సర్వత్ర హర్షం వ్యక్తం చేసినారు. విద్యుత్ శాఖకు ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు, లైన్ ఇన్స్పెక్టర్ మల్లారెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ రాజు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

### రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పించి, ప్రోత్సహిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనులు శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం పట్టణంలోని కార్మల్ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఫాదర్ ఫిలిప్ లతో కలిసి హాజరై, కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యం కోసం సకల సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యతో సమాజంలో గౌరవం పెరుగుతుందని, మనిషి దైనంది న జీవితంలో చదువు ఎంతో ఆవశ్యకమని తెలిపారు. బాల్యం నుండి నేర్చుకున్న సంస్కారం, చదువుతో భవిష్యత్తు బాగుంటుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదవాలని, విద్యతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం 10 వేల మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, జిల్లాలో విద్యారంగంపై అధికారులు వహించిన శ్రద్ధ అభినందనీయమన్నారు. గత సంవత్సరం నీరు, మురికి నీటి వ్యవస్థ, రహదారులపై ప్రభుత్వం శ్రద్ధ వహించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, ఈ సంవత్సరం విద్యారంగంపై దృష్టి సారించి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పట్టణంలో డిగ్రీ కళాశాలను ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పరిశ్రమల నిర్వహణకు మానవ శక్తి అవసరమని, ఇందుకు గాను ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థ లను అభివృద్ధి చేస్తూ, జిల్లాలో 4 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి శిక్షణ అందిస్తుందని తెలిపారు. టాటా సంస్థ సమన్వయంతో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ఇతర అధునాతన సాంకేతికత కలిగిన కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూరు ప్రాంతంలో 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను చేరువులో అందించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రిన్స్ ఆంటోనీ, డాక్టర్ జోసెఫ్ కున్నాథ్, రాజు అలెక్స్, డాక్టర్ జేవియర్ రెక్స్, సంబంధిత అధికారులు, విద్యాలయం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతుల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాను
- రైతులకు సేవలు అందించడమే పాలకవర్గ ముఖ్య లక్ష్యం
- ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ కళ్యాణి

టైమ్స్ అఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :



ములుగు జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి కార్యదర్శి సోనియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి గారు విచ్చేసి ములుగు మార్కెటును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సందర్భముగా కళ్యాణి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి మార్కెట్ కమిటి పాలకవర్గం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుంది అని, మార్కెట్ కమిటి సమస్యలపై దృష్టి సారించి మార్కెట్ అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. అలాగే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. అలాగే లైసెన్స్ లేని పత్తి కొనుగోలు దారుల అక్రమాలను నివారించి, రైతుల దగ్గర నుండి ప్రభుత్వమే పత్తిని కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ సెద సారంగం, గోవిందరావుపేట మండల సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, రసపుత్ సీతారాంనాయక్, కొమరం బాలయ్య, లక్కీ వెంకన్న, ముక్తి రామస్వామి, చెర్ప పగడయ్య, పాలకుర్తి సమ్మయ్య, అర్రెం వెంకన్న, ఆలోత్ దేవ్ సింగ్, పెద్ది రాజ్ కుమార్, పోరిక ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రహిల్స్‌కాలనీలో స్థానిక సమస్యలపై పాదయాత్ర

### చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్ కాలనీ లో డ్రైనేజీ, సీసీ రోడ్ల కు సంబంధించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఇంద్రహిల్స్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యలను జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్, జలమండలి, హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో డ్రైనేజీ లైన్ తరుచుగా పొంగి ఓవర్ ఫ్లో అవ్వడంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని, మ్యాన్ హెల్స్ లో మట్టి పుడుకుపోయి సమస్య ఏర్పడుతుందని మ్యాన్ హెల్స్ లోపల ప్లాస్టింగ్ చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా కాలనీ లో కొంతమేర పెండింగ్ ఉన్న సీసీ రోడ్లను కూడా త్వరలో నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఇప్పటికే ఇంద్రహిల్స్ కాలనీ లో డ్రైనేజీ, సీసీ రోడ్లు, త్రాగునీరు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించి అభివృద్ధి చేశామని, కొంతమేర మిగిలిఉన్న పెండింగ్ వర్క్స్ కూడా పూర్తిచేసి ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకట్ నాయక్, రామారావు, నాగేందర్, కిషోర్, రమేష్, విఠల్, విజయ్, శ్రీశైలం, రాకేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ, హైడ్రా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర కీలకం

### గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి

### మాదకద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజాన్ని మాదకద్రవ్య రహిత సమాజంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర కీలకం అని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశానుసారంగా బుధవారం కళాశాల మాదకద్రవ్యాల కమిటీ సమన్వయకర్త రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజాన్ని మాదకద్రవ్య రహిత సమాజంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర ముఖ్యమైనదని, అందుకు క్రమశిక్షణ కలిగిన అలవాట్లను, జీవన శైలిని చక్కగా ఏర్పరుచుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులు డాక్టర్ పి. రామకృష్ణ, కళాశాల ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, కార్యాలయ బృందం, వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి వినయ్ కుమార్, అకడెమిక్ కోఆర్డినేటర్ నహేదా బేగం, అంబేద్కర్ అధ్యయన కేంద్రం ప్రాంతీయ సమన్వయకర్త రంజిత, పీ.ఆర్.ఓ డాక్టర్ దండు స్వామి, రమేష్ గౌడ్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, లైబ్రేరియన్ పూర్ణచంద్రరావు, ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు వెంకటరమణ, సుధాకర్, నరేష్ కుమార్, దస్తప్ప, రజిత, నాగజ్యోతి, అనసూయ, ఉమాకిరణ్, గంగాధర్, వెంకటేష్ గౌడ్, మోబిన్, ఏ.ఓ. రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయభాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (13-08-2025)12_times of varha main (13-2).qxd 8/14/2025 9:28 AM Page 3





# భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ కలెక్టరేట్

రానున్న రెండు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ బుధవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, జాగ్రత్తలు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు



చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మొదలుకుని జిల్లా పంచాయతీ అధికారి వరకు, ఆశాలు, ఏఎన్ఎంల నుండి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వరకు ఇలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కార్యస్థానాల్లో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సెలవులను కూడా రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రానున్న 48 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం, మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగరంతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన సమయాలలో చేపట్టే సహాయక చర్యలపై ప్రజలకు భరోసా కల్పించేలా ఆయా వార్డులలో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేపల వేట, ఈత కోసం చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోకి దిగకుండా కట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, వైద్యారోగ్యం, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ లో వారపు సంత ప్రారంభం...

**గ్రామస్తులకు తీరిన ఇబ్బందులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ ప్రజల సౌలభ్యం కోసం వారపు సంత ప్రారంభమైంది. గ్రామానికి చెందిన యువకులు చేపట్టిన ఈ చొరవతో ఇకపై గ్రామస్తులు తమ రోజువారీ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు.గ్రామ యువకులైన ఉప్పు సురేష్,అగ్గుకృష్ణ,వెల్మల మురళి,తాహెర్ తో పాటు మరికొందరు కలిసి ఈమార్కెట్‌ను ఏర్పాటు చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు.ఇకపై ప్రతి బుధవారం ఈ సంత కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ వారపు సంతలో కూరగాయలు, ఆకుకూరలతో పాటు,అన్ని రకాల నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉండేలా దుకాణాలను ఏర్పాటు చేశారు.యువకుల ఈ ప్రయత్నాన్ని గ్రామ ప్రజలు ఎంతగానో అభినంది స్తున్నారు.ఈ సౌకర్యం వల్ల వారికి సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయి.ఈ మేరకు భారీగా దుకాణాలు వెలిశాయి. కూరగాయలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసేందుకు పెద్ద ఎత్తున గ్రామస్తులు రావడంతో వారంతపు సంత జనాలతో నిండిపోయింది.వారంతపు సంత విజయవంతంగా ప్రారంభం కావడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అత్యవసర సమయంలో మాత్రమే బయటికి రావాలి

**తుంగతుర్తి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రెటరీ మడిపెద్ది శ్రీనివాసు పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం సూచన మేరకు ఇవ్వాలా రేపు భారీ వర్షాలు ఉన్న కారణంగా అత్యవసర సమయంలో మాత్రమే బయటికి వెళ్లాలి గ్రామ ప్రజలు ఎవరు శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లలో ఉండ కూడదు. చేపలు పట్టుటకు చెరువులు కుంటల వద్దకువెళ్ళకూడదు.అదేవిధంగా వాగుల వంకలుఅవతల ఉండబడినటువంటి వ్యవసాయ భూముల రైతులు వారు తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్లకుండా ఉండటం మంచిది అని అన్నారు.కావున అందరూ ఇట్టి విషయమును దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

**నూతన వధూవరులను ఆశీర్వదించిన**

# ఏఐసీసీ సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో దూ శెట్టి నర్సయ్య గౌడ్ కుమారుని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,సూర్యాపేట జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ఈ కార్యక్రమంలో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ,జిల్లా ఎన్ ఎస్ యు ఐ అద్యక్షులు ఎలిమినేటి అభినయ్, తుంగతుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు కోరు కుప్పుల నరేష్ గౌడ్, జోహార్. జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు రామడుగు నవీన్,కొండ రాజు వివిధ మండలాల యూత్ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# మరోసారి చలించిన జనహృదయ నేత చలమల్ల కృష్ణారెడ్డి

**అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం**

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి-భువనగిరి జిల్లా నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొంపల్లి కృష్ణయ్యగౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి, కృష్ణయ్యగౌడ్ వైద్య చికిత్స నిమిత్తం రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన కొంపల్లి గోపాల్ లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి, ఆమె వైద్య ఖర్చుల కోసం కూడా రూ.25 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం మల్లేష్, పందుల వెంకటేష్, కొండూరు నవీన్, కొండ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంభం సోదరుల చిత్రపటాలకు నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఇటీవలే రెడ్డి చెరువులో మృతి చెందిన అన్నదమ్ములైన కంభం నాగేశ్వరరావు, కంభం సత్యనారాయణ చిత్రపటాలకు పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ ,మండల కాంగ్రెస్ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు, మాజీ తాజా ప్రజా ప్రతినిధులు ,బంధుమిత్రులు పాల్గొన్నారు .

# అధికారులు, సిబ్బంది అందరూ కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలి

- ఏఈఓ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ అసహనం
- కార్యస్థానాల్లో ఉండని వారిపై చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భారీ వర్ష సూచనల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. కార్యస్థానాల్లో ఉండని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్ పల్లి, పాల్దా గ్రామాలలో కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తిర్మన్ పల్లి రైతు వేదికను కలెక్టర్ సందర్శించగా వ్యవసాయ విస్తీర్ణ అధికారి (ఏఈఓ) అందుబాటులో లేకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రైతు వేదికకు తాళం వేసి ఉండడం, పలువురు రైతులు బయట నిరీక్షిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందుకు ఫోన్ చేసి అక్కడికి పిలిపించారు. అదే సమయంలో ఏఈఓ కూడా చేరుకోగా, రైతు వేదిక వద్ద రైతులకు అందుబాటులో లేకుండా ఎక్కడికి వెళ్లావంటూ కలెక్టర్ నిలదీశారు. ప్రస్తుతం భారీ వర్ష సూచన నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అందరూ కార్యస్థానాలలో ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పీహెచ్సీ, ప్రైమరీ స్కూల్ సందర్శించిన కలెక్టర్**



అనంతరం కలెక్టర్ తిర్మన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, పనితీరును పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాదికారులకు సూచించారు. అక్కడి నుంచి పాల్దా గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. వంటగదిలోకి వెళ్లి విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, మెనూ పక్కాగా అమలు కావాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంత నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, దాని నిర్వహణను చక్కబెట్టాలని ఏ.పీ.ఓను ఆదేశించారు. నీటి సంరక్షణ కోసం అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలలో నిర్మించిన సోక్ పిట్ ల నిర్వహణ సజావుగా జరిగేలా, వాటి వల్ల భూగర్భ జలాలు వృద్ధి చెందేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. కాగా, పాఠశాలకు 30 మంది విద్యార్థులు హాజరవగా ముఖ గుర్తింపు విధానం ద్వారా 25 మంది విద్యార్థులు హాజరు మాత్రమే ఆన్లైన్ లో నమోదు చేయడాన్ని గమనించిన కలెక్టర్ మిగతా విద్యార్థులు ఎఫ్.ఆర్.ఎస్ హాజరు విషయమై ప్రధానోపాధ్యాయుడు సుమన్ రెడ్డిని ప్రశ్నించారు. సాంకేతిక కారణాల వల్ల నమోదు కాలేదని హెచ్.ఎం తెలుపగా, కలెక్టర్ తన సమక్షంలో విద్యార్థులు హాజరును ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో నమోదు చేయించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఏర్పడితే సంబంధిత విభాగం అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్ళాలని సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ నమోదులో సాంకేతిక సమస్యలు తలెత్తిన సమయంలో ఎవరిని సంప్రదించాలనే విషయమై జిల్లాలోని అన్ని పాఠశాలల హెచ్.ఎంలకు టెక్నికల్ పర్సన్ ఫోన్ నెంబర్, తదితర వివరాలతో కూడిన సమాచారాన్ని చేరవేయాలని ఫోన్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పనితీరును పరిశీలించారు. అనంతరం సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. రైతులకు ఇప్పటికే పూర్తి స్థాయిలో యూరియా, ఇతర ఎరువులను అందజేశామని సొసైటీ సీఈఓ రాకేష్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇంకనూ అవసరమైన వారికి ఎరువులు అందుబాటులో ఉంచేందుకు వీలుగా 10 టన్నుల వరకు ఎరువుల కోసం ఇండెంట్ పంపామని, ఈ రోజు మధ్యాహ్నం వరకు ఎరువుల నిల్వలు చేరుకుంటాయని తెలిపారు. ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పాల్దా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు అందరూ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.

# 17న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న జిల్లా స్థాయి బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి వాసు, కె. వి. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ నెల 17న మోపాల్ లోని ఫిట్నెస్ క్లబ్ లో అండర్ 15,13, 11 ఏళ్ల లోపు వారికి ఉదయం 9 గంటలకు ఎంపికల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొనదలచిన వారు 98483 51255 శ్రీనివాస్ గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీని సంప్రదించాలన్నారు.

# బానోత్ వెన్నెల సైకిల్ యాత్ర అభినందనీయం

**రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :



మహిళా సాధికారితే ధ్యేయంగా కామారెడ్డి కి చెందిన బానోత్ వెన్నెల చేపట్టిన సైకిల్ యాత్ర అభినందనీయమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. బానోత్ వెన్నెల కామారెడ్డి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారిత కోసం చెపట్టిన సైకిల్ యాత్ర బుధవారం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ వెన్నెల సైకిల్ యాత్రకి స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం బాదం ప్రవీణ్ మాట్లాడుతూ..మహిళా సాధికారత కోసం డిగ్రీ చదువుతున్న వెన్నెల సైకిల్ యాత్ర చేపట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా మహిళలకు వెన్నెల స్ఫూర్తి దాయకమని ఆయన కొనియాడారు. వెన్నెల ఖర్చుల నిమిత్తం బాదం ప్రవీణ్ రూ. 1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మైపాల్ రెడ్డి, ఆకుతోట అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల సన్నాహక ఎన్నికల సమావేశంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ,గిడ్డంగులు సంస్థ కార్పోరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , టి పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ , అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు , చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండల పరిధిలోని జెడ్పిటిసి, ఎంపీటీసీ లతో పాటుగా అన్ని గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులని గెలిపించుకునే దిశగా స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. మన లక్ష్యం సాధించుకోవడం కోసం రానున్న రోజులలో ప్రతి ఎంపీటీసీ పరిధిలో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 14-08-2025


# రమేశ్వరంలో శత రుద్ర శివలింగాల ప్రతిష్ఠాపన

### సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి ఆధ్వర్యంలో సంకల్పం కటాక్షం







టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి ఆశ్రమంలో ప్రపంచంలోనే మొదటిసారిగా రమణేశ్వరంలో శత రుద్ర శివలింగాల ప్రతిష్ఠాపనం వేలాది మంది భక్తుల దాతల మధ్య నిర్వహించబడుతుంది.. ఈ సందర్భంగా సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి భక్తులకు ఉద్దేశించి మాట్లాడుతూ శుక్ల యజుర్వేదంలోని 66 మంత్రాలలో ఉన్న రుద్రుని నామాల పై ఒక శివలింగం చొప్పున మొత్తం శత రుద్రశివలింగాలను ప్రతిష్ఠ చేయడం. ఏడు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో మొత్తం వంద రుద్ర లింగాలను సిద్ధగురు 100మంది భక్తులు ప్రతిష్ఠించనున్నారు. రుద్ర శివ లింగాలు అంటే లింగం లో శివుని యొక్క ముఖం చెక్కబడి ఉంటుంది. నిరాకార శివునికి లింగం ప్రతీక అయితే సాకార శివునికి ప్రతిరూపాన్ని రుద్రుడు. శివ లింగంలో రుద్రుడు ఉన్నాడు కాబట్టి , వీటిని రుద్ర శివ లింగాలు అంటారు. ఇలాం టి శివలింగాలు బహుశా ఎక్కడ కనిపించవేమో. పవిత్రమైన శ్రావణమాసంలో ఆగష్టు 13–20 వరకు జరిగే శత రుద్ర శివలింగ ప్రతిష్ఠా మహత్తర ఘట్టంలో మొదటి రోజులో భాగంగా సిద్ధగురు ధ్యానం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశనం నిర్వహించారు. ఆ తరువాత మండపారాధన కార్యక్రమంలో 132 దేవతలను ఆవాహనం చేసారు. ఈ సందర్భంగా సిద్ధగురు మాట్లాడుతూ మహా రుద్రుని ఉపాసన ఎంతో విశిష్టమైనది, అందరికీ లభించేది కాదు. ఇతర దేవతల పూజలు, శివలింగ ప్రతిష్టలు జరుగుతూనే ఉన్నా, రుద్ర ప్రతిష్ట మాత్రం చాలా అరుదైనది, మహిమాన్వితమైనది. దీనిని చేయడానికి మహారుద్రుని సంకల్పం, కటాక్షం తప్పనిసరి. అందుకే చాలా మంది పీఠాధిపతులు, మఠాధిపతులు దీని పట్ల భయపడతారు. రుద్ర ప్రతిష్ట శిష్యుల ద్వారా కూడా విజయవంతంగా జరగాలంటే రుద్రుడు, అమ్మ, సిద్ధగురువు – ఈ మూడింటి సంకల్పం కలగాలి. ఇది చిన్న విషయం కాదుబీ వజ్రం విలువ 10 కోట్లుగా ఉన్నట్టు ఎంతో విలువైనది. అందువల్ల ఇది ఎవరు చేసినా సాధ్యం కాదు – ఆయన సంకల్పం, కటాక్షం ఉంటే మాత్రమే సాధ్యం." అన్నారు. మొదటి రోజు పూజలలో భక్తులు దాతలు విరివిగా పాల్గొని ఆనందాన్ని పొందారు. అన్నదాన కూడా వైభవంగా జరిగింది.

# నశా ముక్త్ భారత్ - విద్యార్థులలో మాదకద్రవ్యాలపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త–మాక్లూర్




మాదకద్రవ్యాల వల్ల కలిగే భయంకరమైన దుష్ప్రభావాలను యువతకు అర్థమయ్యేలా నశా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ నిర్వహించారు. మాక్లూర్ మండల పరిధిలోని వీఆర్ఇసి పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కల్లడి, చిన్నపూర్ జడ్పీ పాఠశాలల్లో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులే ముందుండాలని ఎస్ఐ రాజశేఖర్ పిలుపునిచ్చారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేసి పాల్గొన్నారు. "డ్రగ్స్ వాడితే శారీరకంగా, మానసికంగా తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి. కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతాయి. చెడు అలవాట్లు భవిష్యత్తును నాశనం చేస్తాయి" అని హెచ్చరించారు. డ్రగ్స్ వాడే వారిని గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చదువుపై దృష్టి పెట్టి మంచి లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. "డ్రగ్స్ లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి" అని ఎస్ఐ రాజశేఖర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనున్న జాదవ్ కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ పురపాలక సంఘం కమిషనర్ గా తిరిగి బాధ్యతలు చేపట్టనున్న జాదవ్ కృష్ణ .గతంలో అతను పనిచేసిన ఆదిలాబాద్ పురపాలక సంఘంలో జరిగిన పొరపాట్లలో భాగంగా అతనిని సస్పెండ్ చేశారు. సస్పెండ్ ఎత్తేయడంతో తిరిగి బోధన్ పొరపాలక సంఘం కమిషనర్‌గా గురువారం విధుల్లో చేరనున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



రాబోయే రెండు రోజులు వారి నుండి అతి భారీ వర్షాల కారణంగా గ్రామ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సాలుర మండల తహసీల్దార్ శశి భూషణ్ సూచించారు.మంజీరా పరివాహక ప్రాంతాలలో, వాగులు, కాలువలు, చెరువుల వద్ద నీటి ఉధృతి ఉన్నందున వాటి పరిసరాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. పాత ఇల్లు కూలిపోయే దశలో ఉంటే అప్రమత్తంగా ఉండి గ్రామ పంచాయతీకి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యుత్ స్తంభాల దగ్గరకు విద్యుత్ తీగలు తెగిపోయిన వైర్ల దగ్గర గానీ వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత గ్రామపంచాయతీ ,విద్యుత్ శాఖ, గ్రామ రెవెన్యూ సహాయకులకు,పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

### జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి

టైమ్స్ ఆఫ్ వార్త–మాక్లూర్



మాదకద్రవ్యాల వ్యతిరేకంగా మాస్ ప్రతిజ్ఞ కార్యక్రమం బోర్గమ్ జడ్పీ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన అతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకు అందరూ క్రియాశీలంగా భాగస్వామ్యం కావాలి, డ్రగ్స్ దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలి, వాడకం, అమ్మకం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి,టెలంగాణ ప్రభుత్వం డ్రగ్ ఫ్రీ సోసైటీ సంకల్పంతో కృషి చేస్తోంది. జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరితో మాస్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసిడీఎస్ సిడిపిఓలు, ఐసిపిఎస్, చైల్డ్ హెల్ప్‌లైన్, డిహెచ్డబ్ల్యూ సిబ్బంది, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ షేక్ వసీం, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## పచ్చదనమే లక్ష్యం.. మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

### వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



బిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలో వనమహోత్సవం సందర్భంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. దోమకొండ ఎక్సైజ్ సీఐ మధుసూదన్ రావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై దీపిక, గ్రామ సచివాలయ కార్యదర్శి బాబు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని మూలవిరట్టుకు ప్రత్యేక పూజలు...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని సంగమేశ్వర్ కాలనీ లోగల శ్రీ కనకదుర్గ దేవి ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన విఘ్నేశ్వరుని మూలవిరట్టుకు మంగళవారం రాత్రి సంకటహరణ చతుర్థి సందర్భంగా జపాల పాండు శర్మ మంత్రో చరణాల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.జలాభిషేకం,పంచామృతాభిషేకం తో పాటు గంధం, కుంకుమ, భస్మాభిషేకం చేపట్టి, పత్రం, పుష్పం, మంత్రంతో ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి హారతులు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మామిళ్ళ రాజు స్వామి, అధ్యక్షుడు అంబిలిపూర్ యశోద– రాజు తో పాటు ఆలయ కమిటీ మహిళా ప్రతినిధులు ఉప్పరి గారి సరిత– నర్సు గౌండ, గొల్లమందరేణుక–బాగన్న ,ఇందూరి సువర్ణ–శ్రీనివాస్ (పెయింటర్), నిజ్జని గంగామణి– శ్రీనివాస్, కృష్ణవేణి–వేణుగోపాల్‌తో పాటుకాలనీవాసులు,భక్తులు,తదితరులు,పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ ఎం బి గార్డెన్స్ లోబాన్సువాడ గ్రామీణ మండలం చిన్న రాంపూర్ వాస్తవ్యులు, పోచారం సమీప బంధువులు నాయిని నరసింహ రెడ్డి కుమారుడు ప్రేమేందర్ రెడ్డి వివాహ వేడుకకుబుధవారంనాడు హాజరై నూతన వధూవరులు ప్రేమేందర్ రెడ్డి – తేజశ్రీ లను, బాన్సువాడ పట్టణ కేంద్రంలోని జిఆర్ఆర్‌లో బాన్సువాడ పట్టణ వాస్తవ్యులు చిదుర రాజేందర్ గుప్త కుమార్తె మౌనిక వివాహానికి హాజరై నూతన వధూవరులు మౌనిక – పవన్ కృష్ణ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం శంభు రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి . ఈ వివాహ వేడుకలో బాన్సువాడ పట్టణనాయకులు,ప్రజాప్రతినిధులు పోచారం వెంట ఉన్నారు.

## కార్పొరేట్ శక్తుల నుంచి దేశాన్ని కాపాడాలి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడక్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోదీ కార్పొరేట్ ప్రభుత్వాన్ని భారతీయులు తరిమి కొట్టి దేశాన్ని రక్షించుకోవాలని సీపీఎంఏరియా కార్యదర్శి నన్నేసాబ్ పిలుపునిచ్చారు. సీఐటీయూ , ఏఐకేఎస్ , ఏఐఎడబ్ల్యూ , కేంద్ర కమిటీల పిలుపు మేరకు బుధవారం వర్నిలో 'కార్పొరేట్ కో హటావో దేశ్ కో బచావో' నినాదంతో బైక్ ర్యాలీ నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద నన్నేసాబ్ మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం దేశసంపదనుకార్పొరేట్ శక్తులకు అప్పజెప్పిందని మండిపడ్డారు.దేశాన్ని, దేశ సంపదను కాపాడుకునే బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని ఆయన అన్నారు. మోదీ పద్ధతి మార్చుకోకపోతే ప్రజలు బుద్ధి చెప్పడానికిసిద్ధంగాఉన్నారన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రవీందర్, సాయిలు, శ్రీనివాస్, మారయ్య, భూమయ్య,గంగారం,తదితరులు,పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

బిక్కనూర్ మండల రామేశ్వర్ పల్లి గ్రామంలోని బీరప్ప గుడి దగ్గర ఉన్న కొట్టంలో పేకాట ఆడుతుండగా మంగళవారం పోలీసులు దాడి చేశారు. బిక్కనూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఎన్నారపు బాబు, బోగడ పరశురాములు, కొరి యాదిరెడ్డిని పట్టుకున్నారు. వారి వద్దనుండి మూడు బైకులు, మూడు ఫోన్లు, రూ.14,100లు సీజ్ చేసి వారిపై బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.


TIMES OF VARTHA (13-08-2025)12_times of varha main (13-2).qxd 8/14/2025 9:28 AM Page 6



# శిథిలావస్థలో భువనగిరి ఆర్టీసీ బస్టాండ్

- పెచ్చులూడుతున్న భువనగిరి బస్టాండ్ బిల్డింగ్?
- 1978లో ఏపిఎస్ ఆర్‌టిసి భువనగిరి ఆర్టీసీ డిపో బస్టాండ్ కోసం 6 ఎకరాల 20 గుంటల భూసేకరణ
- 1980- డిపో యాదగిరిగుట్టకు తరలింపు, భువనగిరిలో బస్టాండ్ నిర్మాణం
- 1982- బస్టాండ్ ప్రారంభం (సీఎం భవనం వెంకట్ రామ్, మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి)
- 43 సంవత్సరాలు గడిచిపోయిన, 6 ఎకరాల 20 గుంటల సువిషాల బస్టాండ్ భూమి
- అన్యక్రాంతమవుతున్న పట్టించుకోని ఆర్టీసీ యంత్రాంగం
- రోజువారీ ప్రయాణికులు60-70 వేల మంది.. భవనం కూలిపోతే.. పెద్ద ముప్పు!
- పాత బస్టాండ్ భూమి ఎక్కడ??
- నూతన భువనగిరి బస్టాండుకు బోర్డు ఎక్కడ?
- అధునాతన నూతన భువనగిరి బస్టాండ్ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కోరిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి









భువనగిరి బస్టాండ్ భవనం పెచ్చులు ఊడుతున్న దృశ్యం





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఖాజా భాయ్

ఉమ్మడి నల్గొండ జిల్లాలో చారిత్రాత్మక భువనగిరి నాటి తాలూకా కేంద్రం. అప్పట్లో పరిపాలన వ్యాపార కేంద్రంగా చారిత్రాత్మక ప్రదేశంగా గుర్తించబడింది. 11 శతాబ్దంలో చాణిక్య పాలకులు త్రిభువన విక్రమాదిత్య 6, భువనగిరి పట్టణంలో కలిగి ఉన్న ఆసియాలో ఎత్తైన ఏకశిలపై కోటను నిర్మించారని చరిత్ర తెలుపుతుంది. తదనంతరం కాకతీయ రాణి రుద్రమదేవి, ఆమె మనవడు ప్రతాపరుద్రుడు పాలించిన త్రిభవన భువనగిరి నాటి రోజులలో ప్రాముఖ్యత సంతరించుకున్న పట్టణంగా విరాజిలింది. 1910లో ఈ పట్టణం నగరం మున్సిపాలిటీగా, 1952 లో మునిసిపాలిటీగా,1961 లో 3- 24 ఎకరాల ప్రభుత్వ భూమిలో వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేసింది. భువనగిరి పట్టణం హైదరాబాద్కు 40 కిలోమీటర్ లలో,67 కిలోమీటర్ల దూరంలో నల్లగొండ, 87 కిలోమీటర్ల దూరంలో హనంకొండ, వరంగల్ తోపాటు అనేక జిల్లాలకు ఇంటర్ కనెక్టివిటీ కలిగిన పట్టణం భువనగిరి. తెలంగాణలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి, కోలనపాక లో ఉన్న జైన్ మందిరాన్నీ తిలకించేకు తరలివచ్చే వేలాది ప్రయాణికులకు భువనగిరి బస్టాండ్ కేంద్రంగా మారింది. 1978లో నాటి రాజకీయ నాయకుల అలసత్వం, అనాలోచి త నిర్ణయాల కారణంగా భువనగిరి పట్టణ కేంద్రంలో నాటి ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఏపీఎస్ఆర్ టి సి భూ సేకరణ ద్వారా సేకరించిన 6 ఎకరాల 20 గుంటల భూమిలో నిర్మించ తలపెట్టిన ఏపీఎస్ఆర్టీసీ డిపో యాదగిరిగుట్ట రాజకీయ నాయకుల ప్రలోభాలతో యాదగిరి గుట్టకు తరలిపోయింది. 1982లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భవనం వెంకటరామ్, మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, నాటి ఆర్టీసీ చైర్మన్ కే ఓబుల్ రెడ్డి, జనరల్ మేనేజర్ రామ్ మోహన్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. కానీ అనేక జిల్లాల నుండి ఇతరేత జిల్లాలకు కేంద్రంగా మారిన భువనగిరిలో కేవలం ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండును మాత్రమే నిర్మించింది. ఈ బస్టాండ్ నిర్మాణం చేపట్టక ముందు తాహసిల్దార్ కార్యాలయం పక్కన కలిగి ఉన్న ఎకర న్నర ప్రభుత్వ భూమిలో ఆర్టీసీ బస్ స్టాండ్‌ను అప్పట్లు తాత్కాలికంగా ఏర్పాటు ఏర్పాటు చేసి ఉండెను. దినదినాభివృద్ధి చెందుతున్న భువన గిరి పట్టణం హైదరాబాద లోని ఎంజీబీఎస్ బస్టాండ్, సికింద్రాబాద్ జేబీసీ బస్టాండ్, వరంగల్, హనుమకొండ, పరకాల, తిరుమలగిరి, జగద్గిరిగుట్ట, దేవరకొండ, నల్గొండ, నార్కట్ పల్లి, గజ్వేల్, తదితర దీర్ఘ.. దూర బస్ డిపో, బస్టాండ్ ల నుండి సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రాముఖ్యత కలిగిన భువనగిరిలో 43 సంవత్సరాల క్రితం ఆర్ టి సి సేకరించిన 6 ఎకరాల 20 గుంటల భూమిలో భువనగిరి బస్టాండ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్టాండ్ ద్వారా నిత్యం వందలాది బస్సులలో వేలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ప్రభుత్వాలు ప్రజల సౌకర్యార్థం రవాణా సౌకర్యం పెంచడంలో నాడు ఏపీఎస్ఆర్టీసీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం తెలంగాణ ఎస్ఆర్‌టిసి కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. కానీ నాలుగున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన బస్టాండ్ బిల్డింగ్ ఆధునీకరణ కోసం నిధులు కేటాయించకపోవడంతో ప్రస్తుత పరిస్థితులలో అవసానదశకు చేరుకున్న ఈ బిల్డింగ్ ప్రాంగణం పెచ్చులు ఊడిపోతూ కూలి పోయే స్థితిలో కూరక పోయిన విషయం తెలిసిందే. బస్టాండ్ భవనంపై నిర్మించిన మరో భవన నిర్మాణం, అందులో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ లోప భూయిష్టంగా ఉండటంతో అసలు భువనగిరి బస్టాండ్ స్లాబ్ నాని ఐరన్ తూర్పు పట్టి పెచ్చులు ఊడటం తో అనేకసార్లు ప్రయాణికులు గాయాల పాలైన విషయం తెలిసిందే. సుమారు 40 సంవత్సరాల వయసు కలిగిన ఆర్టిసి బిల్డింగ్ లైఫ్, తో పాటు భవన నిర్మాణ నాణ్యత ప్రమాణాలను నిర్ణయించే ఆర్టీసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఇంతవరకు దృష్టి సారించక పోవడంతో అనేక చోట్ల పెచ్చులు ఊడి కూలిపోయే దశలో ఉన్నట్లు స్థానికులు భువనగిరి అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ దృష్టికి తీసుకోని పోవడంతో ఇటీవల స్వయానా ఎమ్మెల్యే పర్యటించి భువనగిరి బస్టాండ్ బిల్డింగ్ తో పాటు 6 ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో కలిగిఉన్న దుకాణాల సముదాయాలు, పార్కింగ్ స్థలాలతో పాటు నిరుపయోగంగా ఉన్న భువనగిరి బస్టాండ్ స్థలాన్ని పరిశీలించారు. అంతేగాక అప్పట్లో బస్టాండ్ డిపో, బస్టాండ్ నిర్మాణం కోసం సేకరించిన స్థలంలోనే మున్సిపల్ అధికారులు స్ట్రామ్ డ్రైనేజీని ఆర్టీసీ అధికారుల అనుమతి లేకుండా నిర్మించింది. అంతేగాక ఆర్టీసీ స్థలంలో మున్సిపల్ అధికారులు నిర్మించిన డ్రైనేజీ హద్దుల అవతల 15 ఫీట్ల మేర ఆర్టీసీ స్థలాన్ని ప్రైవేటు వందన హోటల్ యజమానులు ఆక్రమించుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేగాక గతంలో ఆర్టీసీ యాజమాన్యం గతం లో వేలంపాట ద్వారా అలాట్ చేసిన స్థలాలలో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా ఆర్టిసి లీజ్ హోల్డర్ వారికి కేటాయించిన దుకాణాలలో వారి దుకాణాలను నిర్వహించుకోకుండా వారి ఇష్టానుసారంగా ఆర్టీసీ స్థలాలను ఆక్రమి ంచుకొని వ్యాపారాలు నిర్వహించుకుంటున్న ఆర్టీసీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు కోకా కొల్లాలు. ఈ పరిస్థితులలో 6 ఎకరాల 20 గుంటల సువిశాల స్థలం, ప్రస్తుతం అన్యక్రంతమైనా ఆర్టీసీ ఆక్రమణలో ఉన్నదెంతో? ఆర్టీసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది, ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నత అధికారులు, ఆర్టీసీ ఇంజనీరింగ్ అధికారులు ఉమ్మడిగా భువన గిరి బస్టాండ్ నిర్మాణం కోసం 43 సంవత్సరాల క్రితం భూసేకరణ ద్వారా సేకరించిన భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించుకోవడంతో పాటు ఆర్టీసీ స్థలాలను రక్షించుకునే వారమౌతామని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## భువనగిరి నూతన బస్టాండ్ భవన నిర్మాణ కోసం నిధులు కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కోరిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

ఇటీవల తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను భువనగిరి అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛాలు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గత 43 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం భూసేకరణ ద్వారా సుమారు 6 ఎకరాల 20 గుంటల పట్టా భూములను సేకరించి వివిధ జిల్లాల నుండి నిత్యం భువనగిరి బస్టాండ్ ద్వారా ప్రయాణిస్తున్న ప్రయాణికుల సౌకర్యార్థం కోసం నిర్మించడం జరిగిందని ఆయన మంత్రితో వివరించారు. సుమారు ఈ భాను నిర్మాణం చేపట్టి నాలుగున్నర దశాబ్దాలు గడచి పోవడంతో పెచ్చులు పూడి పడుతూ శిధిలావస్థలో చేరుతుందని, ప్రమాధవశాత్తు అతి పురాతన భువనగిరి బస్టాండ్ కూలిపోతే వందలాది ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉ ఒదని, అందుకుగాను అధునాతన సౌకర్యాలు కలిగిన భువనగిరి బస్టాండ్ భవన నిర్మాణం కోసం విధులు కేటాయించాలని మంత్రి తో కోరారు. అంతేగాక తమ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నేటికి రవాణాశాఖ కార్యం లేక అన్ని వర్గాల ప్రజలతో పాటు విద్య అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు, అందుకుగాను నూతన బస్ సర్వీసులను ప్రారంభించాలని ఎమ్మెల్యే మంత్రితో కోరారు. సానుకూలంగా ఎమ్మెల్యే అభ్యర్థనలను విన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకాలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. అభివృద్ధి ప్రదాతగా ప్రజలు మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పట్టణ అభివృద్ధి కోసం, ప్రయాణికుల సౌకర్యార్థం ఆలోచించడం హర్షనీయమని పట్టణ ప్రజలంటున్నారు. గత 40 సంవత్సరాలుగా భువనగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఏ ఎమ్మెల్యే బహుళార్థ సార్థక ఆలోచనలతో ముందుకు సాగటం ప్రధమమని ప్రజలు హర్షిస్తున్నారు.

# ఆంటీ డ్రగ్స్ కార్యక్రమంలో పాల్గొంటూ ప్రభుత్వానికి సహకరించాలి

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బుద్దిరాజ్

### డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బాలికలు చైతన్యవంతంగా ఆంటీ డ్రగ్స్ కార్యక్రమంలో పాల్గొంటూ ప్రభుత్వానికి సహకరించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బుద్దిరాజ్ పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల నిషేధము, వినియోగాన్ని నిరోధించడానికి యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ బుద్దిరాజ్ ఆధ్వర్యంలో కళాశాల బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. యువత మత్తు పదార్థాల వినియోగంతో జరిగే దుష్పరిణామాలను ప్రిన్సిపాల్ వివరించారు. బాలికలు చైతన్యవంతంగా ఆంటీ డ్రగ్స్ కార్యక్రమంలో పాల్గొంటూ ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం నుంచి బియ్యం,పాలు తరలింపు..

## సూపర్వైజర్ బదిలీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో అంగన్‌వాడీ కేంద్రం నుంచి అక్రమంగా బియ్యం,పాలు,బాలామృతం తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకున్న ఘటనపై అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన మండల పర్యవేక్షకురాలు విజయరాణిపై బదిలీ వేటు వేశారు. ఈ విషయాన్ని సిడబ్ల్యూ రసూల్ భీ ధ్రువీకరించారు. పది రోజుల క్రితం మండల కేంద్రంలోని మూడవ అంగన్‌వాడీ సెంటర్ నుంచి నిత్యావసరాలు అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై విచారణ చేపట్టాల్సిందిగా సీడీపీఓ పద్మ అధికారులను ఆదేశించారు. విచారణలో భాగంగా,అంగన్‌వాడీ టీచర్,ఆయా నిర్లక్ష్యంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసి వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈఘటనతో మండలంలో తీవ్ర చర్చ జరిగింది. డిప్యూటేషన్‌పై వచ్చిన పర్యవేక్షకురాలు విజయ రాణిపై బదిలీ వేటు వేయడంతో ఆమె డిప్యూటేషన్ రద్దైంది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ అనంతరం మరిన్ని చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

# 42% బిసి రిజర్వేషన్ల సాధన కోసం ప్రత్యేక తెలంగాణ తరహాలో ఉద్యమించాలి"

## బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశ జనాభాలో 55 నుంచి 60% ఉన్న బిసి కులాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేసే వరకు 60% దేశ సంపదను సృష్టిస్తున్న బిసి కులాల ప్రజలు ప్రత్యేక తరహాలో ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిధి గృహంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను కూడా బిసినే అని చెప్పే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ జనాభాలో 10 నుంచి 15% ఉన్న ఆధిపత్య కులాలకు 10% రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేశారన్నారు. అదే 55% నుంచి 60% ఉన్న బిసి కులాల ప్రజలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల అమలు కోసం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మేత్రి రాజశేఖర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొయెడ నర్సింహులు గౌడ్, జనచైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు డి. సంజీవ్, బిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ సబ్బని లత, కె. శ్రీనివాస్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% బిసి కులాల రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఫెడరేషన్ జిల్లా నాయకులు వై, అనిల్ కుమార్ బహుజన నాయకులు రాంచందర్, చంద్రా గౌడ్, వివిధ కులాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి రికార్డు నెలకొల్పిన రేవంత్ సర్కార్

- 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2.2 లక్షల కోట్ల అప్పు తెచ్చి ఏం చేసింది..?
- కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కేవలం రూ.2.8 లక్షల కోట్లు మాత్రమే
- సమైక్య రాష్ట్రం నుంచి వచ్చిన రూ.75వేల కోట్లతో కలిపి మొత్తం రూ. 3.5 లక్షల కోట్లే
- ఈ నిజాలు చెప్పింది కేంద్ర ప్రభుత్వమే
- కాళేశ్వరం, మిషన్ భగీరథ, కాకతీయ వంటి పథకాలు కీర్తి కిరీటాలు
- కాంగ్రెస్ పోయి మళ్ళీ కేసీఆర్ వస్తేనే తెలంగాణకు మంచి రోజులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలు
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానమంటూ లేకుండా ఇష్టాను సారంగా తెస్తున్న అప్పు తెలంగాణ రాష్ట్రానికి ముప్పుగా పరిణమిస్తోందనిబీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్ లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేస్తూ సరికొత్త రికార్డులు నెలకొల్పు తోందని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల నోట్లో మట్టికొట్టిందని, అప్పు తేనిదే పూట గడవదన్న రీతిలో విచ్ఛిన్నకర పాలన సాగిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలల కాలంలో రూ.2.2 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని ఆయన ఆరోపించారు. ప్రతీ నెలా రూ.11వేల కోట్లు, రోజుకు రూ.360 కోట్లు, గంటకు రూ.15కోట్లు, ప్రతి నిమిషానికి రూ.25లక్షల చొప్పున అప్పులు చేసి ఒక కొత్త పథకం చేపట్టిన పాపాన పోలేదన్నారు. మరి ఆ రూ.2.2 లక్షల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయినయి అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. తెచ్చిన అప్పులతో ఒక్క ప్రాజెక్టు కట్టలేదు, తట్టెడు మట్టి ఎత్తలేదని ఆయన ఎద్దేవా చేశారు. కనీసం ఒక్క ఎన్నికల హామీని కూడా అమలు చేయలేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కేవలం రూ.2.8 లక్షల కోట్లు మాత్రమేనని, సమైక్య రాష్ట్రం నుంచి వచ్చిన రూ.75వేల కోట్లతో కలిపి మొత్తం రూ. 3.5 లక్షల కోట్లే తెలంగాణ అప్పు అని కేంద్ర ప్రభుత్వమే ప్రకటించడం ఇంత కాలం విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కు చెంప పెట్టు అని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం సృష్టించిన ఆస్తుల విలువ రూ. 4.16 లక్షల కోట్లు అని ఆయన వెల్లడించారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి జరగని పల్లె లేదు, సంక్షేమం అందని ఇల్లు లేదు అని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, కాకతీయ వంటి పథకాలు కేసీఆర్ ప్రభుత్వ కీర్తి కిరీటాలుగా జీవన్ రెడ్డి అభివర్ణించారు. కాంగ్రెస్ చెప్పు కోవడాని కేముంది..? కాళేశ్వరం డ్యామా..? కల్యాణ లక్ష్మి స్కీమా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పాలకులు అప్పులు తెచ్చి జేబులు నింపు కుంటున్నారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం అప్పుగా తెచ్చిన ప్రతి రూపాయకు పక్కాగా లెక్కలు ఉన్నాయన్నారు. అప్పుగా తెచ్చిన డబ్బు ఏం చేశారంటే చెప్పడానికి కోటి ఎకరాల భూమికి సాగునీరు ఇచ్చే ఉద్దేశంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఉందని, ఇంటింటికి నల్లాల ద్వారా మంచినీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ, 48 వేల చెరువులను పునరుద్ధరించిన మిషన్ కాకతీయ, దాదాపు 13 లక్షల మంది పేద ఇంటి ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు మన కళ్ళ ముందే కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 2.2 లక్షల కోట్లతో తట్టెడు మట్టి ఎత్తలేదని, ప్రాజెక్టులకు ఒక్క ఇటుకైనా పేర్చలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నివర్గాల నోట్లో మట్టి కొట్టిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి దిక్కుమాలిన పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం వారూ సంతోషంగా లేరన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో అభివృద్ధి జరగని పల్లె లేదు, సంక్షేమం అందని ఇల్లు లేదు అనడం అతిశయోక్తి కాదన్నారు.కేసీఆర్ ది మంచి ప్రభుత్వం, రేవంత్ ది ప్రజలను ముంచే ప్రభుత్వం అని ఆయన వ్యాఖ్యానించారు. సంపద పెంచుడు పేదలకు పంచుడు కేసీఆర్ విధానమన్నారు. 33 మెడికల్ కాలేజీలు నిర్మించడం, అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ భవనాలు కట్టడం, యాదాద్రి వంటి దేవాలయాల నిర్మాణం కేసీఆర్ విజయాలన్నారు. పల్లెల్లో పాలన పడకేసిందని, పారిశుధ్యం లోపించి రోగాలు ప్రబలుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చి 1.5 శాతం ఓట్లతో ఒడ్డున పడ్డరని కాంగ్రెస్ పై ఆయన ధ్వజమెత్తారు. అడ్డి మార్ గుడ్డి దెబ్బలా కాంగ్రెస్ అధికారం దక్కించుకుని ప్రజల బతుకులతో ఆడుకుంటోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తంతె గారెల బుట్టల పడ్డడని, 20 నెలలు తిరగక ముందేపాలన చేతకాక చేతులెత్తేసి లేకి కూతలు కూస్తున్నడని,తెలంగాణ పరువును బజారున పడేస్తున్నడని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పెట్టుడు తప్ప తిట్టుడు లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో తిట్టింది తప్ప పెట్టింది లేదన్నారు. ఇక నిజామాబాద్ జిల్లా ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. పట్టించుకునే దిక్కులేక జిల్లా అనాథాలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు మంత్రి లేరని, జిల్లా ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ నుంచే ఉన్నా ఆయన ఏ నాడూ జిల్లాను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ లు ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా అవతారమెత్తి దోచుకునే పనిలో బిజీబిజీగా గడుపుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ కాంగ్రెస్ పోయి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే మంచిదని తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా రెప రెపలాడటం ఖాయమని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్, సుజీత్ సింగ్ ఠాకూర్, రాజేశ్వర్ రెడ్డి, మాస్త ప్రభాకర్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, శ్రావణ్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోకుండా జాగ్రత్త పడాలని, డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ పిలుపునిచ్చారు. బుధవారం జాన్కంపేట్ జడ్పీ హైస్కూల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సైరమ మాట్లాడుతూ...మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. డ్రగ్స్కు అలవాటు పడితే శారీరకంగా,మానసికంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. అంతేకాకుండా,దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడం, చిన్నాభిన్నం కావడం వంటివి జరుగుతాయన్నారు. యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఎస్సై రమ కోరారు. ఈ అవగాహన కార్యక్రమం యువతలో చైతన్యాన్ని పెంచి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి దోహదపడుతుందని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు,జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ జోన్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భట్టికి కెటిఆర్ సవాల్

(మొదటి పేజీ తరువాయి)..

ఈ పార్క్ ను హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ పార్క్ లో పక్షిశాలను ఏర్పాటు చేసి దాదాపు 1,500 రకాల పక్షులను సేకరించి ఇక్కడి వాతావరణానికి అలవాటు చేస్తున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ఒక రోజంతా అక్కడే గడిపేలా పలు అడ్వెంచరస్ గేమ్స్ ను కూడా రూపొందిస్తున్నారు. క్లైంబింగ్ వాల్, రోలర్ కోస్టర్, స్కై బ్రిడ్జ్, జాయింట్ స్వింగ్, హ్యూమన్ స్లింగ్ షాట్, జిప్ బైక్, 360 డిగ్రీల ఫ్లయింగ్ సైకిల్, రోప్ కోర్స్, బంగా ట్రంప్ లైన్ వంటివి ఇందులో ఏర్పాటు చేయనున్నారు.

# రామడుగు ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ రూరల్



ధర్పల్లి మండలం లోని రామడుగు గ్రామ శివారులో ఉన్న రామడుగు ప్రాజెక్టుకు సంబంధించిన కుడి ఎడమల కాలువల నుంచి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నీళ్లను విడుదల చేశారు. రామడుగు ప్రాజెక్టు కట్టమీద ఉన్న కట్ట మైసమ్మకు పూజ చేసి, అనంతరం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ రామడుగు ప్రాజెక్టు నుండి వివిధ గ్రామాలకు ఆయకట్టు ద్వారా నీళ్లు వెలుతాయని అన్నారు. ప్రాజెక్టు ఆయకట్టు క్రింద ఉన్న పంట పొలాలు ఎండి పోతున్నయని రైతులు రూరల్ ఎమ్మెల్యేకు విన్నవించుకోవడంతో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి, ఆయకట్టు పంట పొలాలకు బుధవారం రోజు నీళ్లను విడుదల చేయడం జరిగిందన్నారు. సుద్దులం, రామడుగు, మైలారం, కోరట్పల్లి, కలి గౌడ్ చింతలూరు మనోహరాబాద్, వంటి గ్రామాల పంట పొలాలకు నీరు చేరుతుందని అన్నారు. రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్షమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం రైతులను విస్మరించిందని అన్నారు, అలాగే 42 శాతం బీసీ రిజర్వేషన్ కు టిఆర్ఎస్ బిజెపి నాయకులు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, నిజాంబాద్ ఎంపీ అరవింద్, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ లు బీసీ రిజర్వేషన్ కు వ్యతిరేకామా...? అనుకూలమా..? చెప్పాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సవాలు విసిరారు. బీసీ రిజర్వేషన్ కొరకు రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్రంపై బీజేపీ ఎమ్మెల్యేలు ఒత్తిడి తేవాలని అన్నారు. లేకపోతే బిజెపి ఎంపీలను గ్రామాల్లో తిరగకుండా బీసీ ప్రజలు తరిమి కొడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్న బాలరాజ్, డిచ్పల్లి మండల అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారులు, ధర్పల్లి మండల తహసిల్దార్ శాంత, ఎంపీడీవో, రామడుగు వీడీసీ చైర్మన్ రాజారెడ్డి, సుద్దులం విడిసి చైర్మన్ సాయి రెడ్డి, రాముడు గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనంద్, సుద్దులం గ్రామ శాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు నక్సల్స్ మృతి

ఛత్తీస్‌గఢ్ మదన్‌వాడ అటవీ ప్రాంతంలో బుధవారం భద్రతా బలగాల బృందం యాంటీ ఆపరేషన్ నిర్వహిస్తుండగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు నక్సల్స్ మృతి చెందారు. కాల్పులు ఆగిన తరువాత ఆ ఇద్దరి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# కేర్ డిగ్రీ కాలేజీలో ఆరోగ్య అవగాహన సదస్సు




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కేర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సు కార్యక్రమానికి తెలంగాణ యూనివర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట చంద్రశేఖర్ హాజరయ్యారు. కేర్ కళాశాలకు చెందిన బీజడ్సీ ఉర్దూ మీడియం విద్యార్థుల చేత అధ్యాపకురాలు ఆస్మ ఫిర్దౌస్ ఏర్పాటు చేసిన “ఆరోగ్య అవగాహన సదస్సు” ను సందర్శించి అభినందించిన ఆచార్య గంటా చంద్రశేఖర్ వివిధ రుగ్మతలు రావాడానికి గల కారణాలను, వాటి నివారణ, నిరోధక చర్యలను విద్యార్థులు క్లుప్తంగా వివరించారు. ఆస్మ ఫిర్దౌస్ లాంటి అధ్యాపకులు ఉంటే అద్భుతమైన విద్యార్థులను తయారు చేయవచ్చని చంద్రశేఖర్ అన్నారు. కళాశాల విద్యార్థులు కూడ ఈ ప్రదర్శనను చూసి చాలా అవగాహన పొందడం జరిగిందని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తో పాటు ప్రిన్సిపాల్ బాలకృష్ణ ను కూడ ఆచార్య గంట చంద్రశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట చంద్ర శేఖర్ తో పాటు నరాల సుధాకర్, బాలకృష్ణ, నరేష్, సందేష్, సందీప్, శంకర్, విజయ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గంటల్లోనే చెక్కు పాస్

ముంబై: బ్యాంక్ ఖాతాదారులకు శుభవార్త.! అక్టోబర్ 4 నుంచి బ్యాంక్‌లో మనం చెక్కు సమర్పించిన కొద్ది గంటల్లోనే, బ్యాంకులు చెక్కులను క్లియర్ చేస్తా యి. రిజర్వ్ బ్యాంక్ ఈ కొత్త విధానాన్ని అక్టోబర్ 4వ తేదీనుంచి ప్రవేశపెడుతోంది. దీని వల్ల చెక్కు సమర్పించిన కొద్ది గంటల్లోనే నగదు తీసుకునే సౌక ర్యం లభిస్తుంది. దీని వల్ల రెండు రోజుల సమయం కలిసివస్తుంది. బ్యాంక్‌లో చెక్కులను స్కాన్ చేసి, స మర్పించిన కొద్ది గంటల్లో, వ్యాపార సమయం ముగిసేలోగానే క్లియర్ చేస్తారు. ప్రస్తు తం చెక్ ట్రం కేషన్ సిస్టమ్ (సిడిఎస్) రెండు పని దినాల వరకూ క్రియరెన్స్ ప్రక్రియ పూర్తి చేస్తున్నది. చెక్ క్లియరింగ్ సామర్థ్యం మెరుగు పడడం వల్ల ఇక ముందు లావాదేవీలు మరింత వేగవంతం అవుతాయి. బ్యాంక్ ఖాతా దారులకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు, సెటిల్మెంట్ ప్రమాదాన్ని తగ్గించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రస్తుతం బ్యాచ్ ప్రాసెసింగ్ విధానం నుంచి ఆన్– రియలైజేషన్ – సెటిల్మెంట్‌తో నిరంతరక్లియరింగ్‌కు సిటిఎస్ ని మార్చాలని నిర్ణయించింది. సీటీఎస్ లో నిరంతర క్లియరింగ్ , సెటిల్మెంట్ ఆన్ రియలైజేషన్ ను ప్రవేశపెట్టేందుకు సంబంధించి రిజర్వు బ్యాంక్ ఒక సర్క్యులర్ జారీ చేసింది. రెండు దశలలో ఈ ప్రక్రి య అమలు జరుగుతుంది. తొలి దశ 2025 అక్టోబర్ 4 నుంచి మొదలు కాగా, రెండో దశ 2026 జనవరి 3వ తేదీ నుంచి అమలవుతుందని ఆర్ బిఐ సర్క్యులర్ లో పేర్కొంది. బ్యాంక్‌లలో ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 4 గంటలవరకూ ఒకే ప్రెజెంటేషన్ సెషన్ ఉంటుంది. ప్రజెంటేషన్ సెషన్ సమయంలో శాఖల ద్వారా స్వీకరించిన చెక్కులను బ్యాంక్ లు స్కాన్ చేసి, క్లియరెన్స్ హౌస్ కు వెంటనే, నిరంతరం పంపుతాయని ఆర్ బిఐ తెలిపింది.




# నియామకాలపై స్టే..

(మొదటి పేజీ తరువాయి)..



అనంతరం ధర్మాసనం తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

## సిఫారసులు.. తిరస్కరణ.. సిఫారసులు

2023 జూలైలో అప్పటి సీఎం కె.చంద్రశేఖర్రావు నేతృత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం, దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణల పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలకు సిఫారసు చేసింది. అయితే సెప్టెంబర్లో అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్,. వారికి రాజకీయ నేపథ్యం ఉండటాన్ని ప్రస్తావించడంతో పాటు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5)కు అనుగుణంగా వారి నియామకాలు లేవని పేర్కొంటూ వారి నామినేషన్లను తిరస్కరించారు.కాగా 2023 చివర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరిలో ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమెర్ అలీ ఖాన్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. ఈ నామినేషన్లతో పాటు, గవర్నర్ తమ నామినేషన్లను తిరస్కరించడాన్ని దాసోజు, కుర్ర హైకోర్టులో సవాలు చేశారు. ఈ నేపథ్యంలో 2024 మార్చిలో హైకోర్టు.. గవర్నర్ తిరస్కరణను రద్దు చేయడంతో పాటు కొత్త నామినేషన్లను కూడా కొట్టివేసింది.గవర్నర్ మంత్రివర్గ సలహా మేరకే వ్యవహరించాలని, సవరణలు కోరే హక్కు మాత్రమే ఉందని కోర్టు స్పష్టం చేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లగా, 2024 ఆగస్టు 14న ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వుపై స్టే ఇచ్చింది. కోదండరాం, అమెర్ అలీ ఖాన్లు ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసుకోవడానికి అనుమతించింది. అయితే వారి నామినేషన్లు తుది తీర్పుకు లోబడి ఉంటాయని తెలిపింది. తాజాగా బుధవారం జరిగిన వాదనల అనంతరం మధ్యంతర ఉత్తర్వును సవరించింది. మధ్యంతర ఉత్తర్వు ఆధారంగా తీసుకున్న అన్ని చర్యలు, అందులో ప్రమాణ స్వీకారాలు కూడా రద్దు అవుతాయని స్పష్టం చేసింది. ఇకపై ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం జరిగే ఏ కొత్త నామినేషన్లు అయినా, సెప్టెంబర్ 17న జరిగే విచారణ తర్వాత వచ్చే తుది తీర్పుపైనే ఆధారపడి ఉంటాయని తెలిపింది. కాగా గవర్నర్ తరపున వాదించిన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సిఫారసు మేరకే గవర్నర్ ఆమోదం తెలిపారని వాదించారు. పిటిషనర్లు తమ నామినేషన్ల అమలును కాదు, గవర్నర్ తిరస్కరణను సవాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గవర్నర్ పూర్తిగా రాజ్యాంగపరమైన విధానాన్నే అనుసరించారని చెప్పారు. పిటిషనర్ల తరపున న్యాయవాది రంజిత్ కుమార్ వాదించారు. గవర్నర్.. ‘హైకోర్టుకు నేనుజవాబు చెప్పాల్సిన అవసరం లేదు..’ అని చెప్పారని తెలియజేయగా, ‘చాలా దురదృష్టకరం’ అని జస్టిస్ విక్రమ్నాథ్ వ్యాఖ్యానించారు.

CINEMA

# సినిమా

## తెలుగు ఫిలిం ఛాంబర్ సంచలన నిర్ణయం..

## వారికి భారీగా అవకాశాలు!




తెలుగు చిత్ర పరిశ్రమలో నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులకు భారీ అవకాశాలు ఇచ్చేందుకు తెలుగు ఫిలిం ఛాంబర్ సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. సినిమా పరిశ్రమలో తమ వేతనాలు పెంచాలంటూ సినిమా కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. చిత్ర కార్మిక సంఘాలు తమకు 30 శాతం వేతనం పెంచాలని డిమాండ్ చేయడంతో నేడు తెలుగు ఛాంబర్‌లో సినీ నిర్మాతల మండలి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సుదీర్ఘ చర్చ తర్వాత వారు ఈ మేరకు తమ నిర్ణయాన్ని ప్రకటన రూపంలో వెల్లడించారు. నైపుణ్యం ఉన్న ప్రతిభావంతులకు సినిమా పరిశ్రమలో పనిచేసేందుకు ఇకపై ఎలాంటి యూనియన్ మెంబర్‌షిప్ అవసరం లేదని.. వారితో ఏ నిర్మాత అయినా పని చేయించుకోవచ్చని తెలుగు ఫిలిం ఛాంబర్ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాత లేనిదే సినిమా లేదు. అలాంటి నిర్మాత శ్రేయస్సు కోసం తెలుగు సినిమా మనుగడ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుగు ఫిలిం ఛాంబర్ వెల్లడించింది.

# "కూలీ" విలన్ రోల్‌పై రజినీకాంత్ సెన్సేషనల్ కామెంట్స్..!!



హైదరాబాద్: దక్షిణాది సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న 'కూలీ' చిత్రంపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా, హైదరాబాద్‌లో జరిగిన చిత్ర ప్రెస్‌మీట్‌లో సూపర్‌స్టార్ రజినీకాంత్ చేసిన వ్యాఖ్యలు ఈ సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. ముఖ్యంగా, ఇందులో విలన్‌గా నటించిన కింగ్ నాగార్జున గురించి రజినీకాంత్ మాట్లాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఆ పాత్ర నాకే కావాలనిపించింది.. కానీ! కూలీ సినిమా దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథను చెప్పేటప్పుడు, అందులోని సైమన్ అనే విలన్ పాత్ర గురించి వివరించారట. సైమన్ క్యారెక్టర్ గురించి డైరెక్టర్ లోకేష్ చెప్పగానే తాను ఎంతగానో ప్రభావితమైనట్లు రజినీ చెప్పుకొచ్చారు. నిజానికి ఆ పాత్ర తనకే కావాలని వెంటనే ఆవిషయం చెప్పినట్లు వెల్లడించారు రజినీకాంత్ గుర్తు చేసుకున్నారు. అయితే, దర్శకుడు లోకేష్ ఆ పాత్ర కోసం నాగార్జునను అనుకుంటున్నానని చెప్పినప్పుడు తాను ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. "నాగార్జున ఒప్పుకుంటారా అని నేను సందేహం వ్యక్తం చేశాను. కానీ, లోకేష్ చాలా నమ్మకంగా 'ఎలాగైనా ఆయన్ను ఒప్పిస్తాను' అని హామీ ఇచ్చారు" అని రజినీకాంత్ చెప్పారు. న్నగారి నుంచి వచ్చిన మంచి జీన్స్" అని సమాధానం చెప్పారని రజినీకాంత్ తెలిపారు. సైమన్ పాత్రలో నాగార్జున అద్భుతం.. నేనైతే చేయలేకపోయేవాడిని నాగార్జున నటనపై రజినీకాంత్ చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆశ్చర్యపరిచాయి. "సైమన్ పాత్రలో నాగార్జున అద్భుతంగా నటించారు. నిజం చెప్పాలంటే, ఆ పాత్రను నాగార్జున చేసినంత గొప్పగా నేను చేయలేకపోయేవాడిని" అని రజినీకాంత్ ప్రశంసించారు. ఇద్దరు దిగ్గజ నటుల మధ్య ఉన్న పరస్పర గౌరవం, వారి నటనా నైపుణ్యాల పట్ల ఉన్న అభిమానం ఈ మాటల్లో స్పష్టంగా కనిపించింది. ఈ అద్భుతమైన కాంబినేషన్‌తో వస్తున్న 'కూలీ' సినిమా కోసం అభిమానులు మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే కింగ్ నాగార్జున ధనుష్ కాంబినేషన్‌లో ఈ మధ్యే వచ్చిన కుబేరా చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించింది. దీంతో కూలీ మూవీపై కూడా భారీగా అంచనాలు ఉన్నాయి. అందునా రజినీకాంత్‌తో పాటు నాగార్జున స్క్రీన్ షేర్ చేసుకుంటుండటంతో ఈ చిత్రానికి మరింత హైప్ క్రియేట్ అయ్యింది. ఇక లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇది వేరే లెవెల్‌లో ఉంటుందని మూవీ లవర్స్ చెబుతున్నారు.

# "ఉస్తాద్ భగత్ సింగ్" కి తప్పని తిప్పలు..

## షూటింగ్ అడ్డుకున్న కార్మిక సంఘాలు!



తెలుగు చిత్ర పరిశ్రమలో సమ్మె సైరన్ మోగింది. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేటి నుంచి.. టాలీవుడ్‌లో అన్ని సినిమా షూటింగ్‌లు, వెబ్ సిరీస్‌ల పనులు బంద్ కు పిలుపునిచ్చింది. రోజు వారి వేతనాలు 30 శాతం వరకు పెంచాలన్న డిమాండ్‌కు స్పందన లేకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. కాగా ఇప్పటికే మీడియం, చిన్న సినిమాల షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కానీ బడా నిర్మాణసంస్థలు మాత్రం బంద్ వ్యవహారం పట్టించుకోకుండా షూటింగ్స్ కొనసాగిస్తున్నాయి. ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం "ఉస్తాద్ భగత్ సింగ్". ఇన్నాళ్లు రాజకీయాల కారణంగా సినిమా షూటింగ్ లను పక్కన పెట్టిన ఆయన ఇప్పుడు వరుసగా కమిట్ అయిన సినిమాలను ఫినిష్ చేసేస్తున్నారు. ఇప్పటికే హరిహర వీరమల్లు చిత్రం రిలీజ్ అయ్యింది. అలానే సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న "ఓజీ" మూవీలో కూడా తన పార్ట్ షూటింగ్ ని ఫినిష్ చేసేశారు. దాంతో ఈ సినిమాని కూడా త్వరగా పూర్తి చేసే పనిలో ఉన్నారు. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో పవన్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుంది. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్న ఈ మూవీని.. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ మూవీకి అనుకోని తిప్పలు వచ్చి పడ్డాయి. ఇన్నాళ్లు పవన్ కారణంగా సినిమాకి బ్రేక్ పడితే.. ఇప్పుడు కార్మిక సంఘాలు షూటింగ్ ని అడ్డుకోవడం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### షూటింగ్ అడ్డుకున్న కార్మిక సంఘాలు..

హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. పవన్ పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఓ వైపు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ బంద్ కి పిలుపునిచ్చినప్పటికీ.. సీనియర్ నటీనటుల కాంబినేషన్ లో సీన్స్ ఉండడంతో షూటింగ్ ఆపితే ఎక్కువ నష్టం వస్తుందని భావించి కొనసాగిస్తున్నారు. అందుకోసం తెలుగు సినిమా కార్మికులు బంద్ లో ఉన్న కారణంగా ముంబై నుంచి కార్మికులను తెప్పించి మరి షూటింగ్ నిర్వహిస్తోంది మైత్రీ సంస్థ.

# హీరోయిన్లకు తీసిపోని అందం..



సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్సర్‌గా అంకితా సింగ్ ప్రస్తుతం సంచలనం సృష్టిస్తోంది. ఆమె అందానికి లక్షలాది మంది అభిమానులున్నారు, ఏ హీరోయిన్‌కు తీసిపోని విధంగా ఉంటుంది. అయితే ఆమె కేవలం అందంతోనే కాదు, అభిమానుల వింత కోరికలను తీరుస్తూ లక్షల్లో సంపాదిస్తోంది. ఒక అభిమాని కోరిక మేరకు బూతులు తిట్టి రూ.35,000 సంపాదించిన వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వింత డిమాండ్లను తీర్చడానికి ఆమె భారీ మొత్తంలో రుసుము వసూలు చేస్తోంది. వింత కోరికలతో ఆదాయం సోషల్ మీడియా యుగంలో అనేక మంది ఇన్‌ఫ్లుయెన్సర్‌లు వింత పనులు చేస్తూ డబ్బు సంపాదిస్తున్నారు. ఈ రోజుల్లో ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్ అంకితా సింగ్ బాగా పాపులర్ అవుతోంది. ఆమె తన ఫాలోవర్లకు కస్టమైజ్డ్ వీడియో కాల్స్, ఫోన్ యాక్సెస్ వంటి ప్రీమియం సేవలను అందిస్తోంది. ముఖ్యంగా ఆమె వినియోగదారుల వింత ఫాంటసీల డిమాండ్లను తీరుస్తుంది, దీని కోసం ఆమె భారీ రుసుము వసూలు చేస్తోంది. ప్రజలు ఆమెను వీడియో కాల్ ద్వారా బూతులు తిట్టమని అడిగి, అందుకు భారీ మొత్తంలో డబ్బు చెల్లిస్తున్నారు. అంకితా సింగ్ ప్రత్యేక సేవలు అంకితా సింగ్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.8 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఫిట్‌నెస్ రొటీన్‌లు, ఫ్యాషన్ కంటెంట్, ట్రెండింగ్ మీమ్స్‌ను పోస్ట్ చేస్తుంది. వీటితో పాటు ఆమె ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో ప్రీమియం సేవలను కూడా అందిస్తూ భారీగా సంపాదిస్తోంది. అంకితా సింగ్ అందించే ఎక్స్‌క్లూజివ్ సేవలు ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించాయి. ఆమె కస్టమైజ్డ్ వీడియో కాల్ కోసం రూ.30,000 వసూలు చేస్తోంది. ఆమె ఫోన్ నంబర్ కావాలంటే, దాని కోసం రూ.3 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఇతర సేవల్లో 5 నిమిషాల చాట్ ఉంటుంది, దీని కోసం ఆమె రూ.4999 వసూలు చేస్తుంది. ఐదు నిమిషాల వీడియో కాల్ కోసం రూ.17,000 తీసుకుంటుంది. అయితే ఈ సంభాషణల్లో వాస్తవానికి ఏమి ఉంటుందనేది స్పష్టంగా తెలియదు. బూతులు తిట్టి రూ.35,000 సంపాదన అంకితా సింగ్ కంటెంట్, అభిమా నులకు ఆమె ఇచ్చిన సమాధానాల ద్వారా.. ఆమె వ్యక్తిగత కోరికలను ముఖ్యంగా ఫాంటసీ-ఆధారిత కోరికలను తీరుస్తుం దని తెలుస్తోంది. అంకితా ఒక వైరల్ వీడియోలో తన అనుభ వాన్ని పంచుకుంది. అందులో ఒక వ్యక్తి ఆమెను బూతులు తిట్టమని కోరాడు. ఆ వ్యక్తి వీడియో కాల్‌లో బూతులు తిట్టడాని కి రూ.35,000 ఇచ్చాడని అంకితా సింగ్ వెల్లడించింది. వీడియో కాల్‌లో బూతులు తిట్టమని కోరడాన్ని సైకాలజీ భాషలో 'హ్యూమిలియేషన్ కింక్' లేదా 'ఎరోటిక్ హ్యూమిలియేషన్' అని అంటారు. అంకితా సింగ్ ఆ వ్యక్తి కోరిక మేరకు సైకలాజికల్ గేమ్ ఆడింది. ఇందులో అవమానించబడటం ద్వారా ఆ వ్యక్తికి ఉత్సాహం, ఉత్తేజం లేదా మానసిక ఉపశమనం కలుగుతుంది. ఇటువంటి వింత డిమాండ్లకు కూడా డబ్బు చెల్లించడానికి అభిమానులు సిద్ధంగా ఉండటం సోషల్ మీడియాలో విచిత్రమైన ధోరణులను సూచిస్తుంది.

## వచ్చే సమ్మర్‌లో ఫస్ట్ కర్చీఫ్ వేసిన 'గూఢచారి 2'.. రిలీజ్ డేట్ ఇదే..!




టాలీవుడ్‌లో తెరకెక్కిన స్పై యాక్షన్ చిత్రం 'గూఢచారి' బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాను దర్శకుడు శశికిరణ్ టిక్క డైరెక్ట్ చేయగా అడి వి శేష్ ఈ సినిమాతో భారీ విజయాన్ని అందుకున్నాడు. ఇక ఈ సినిమాకు సీక్వెల్‌గా 'గూఢచారి 2'ను మేకర్స్ ఎప్పటినుంచో తెరకెక్కిస్తున్నారు. అయితే, G2 గా ప్రేక్షకుల్లో క్రేజ్ నెలకొల్పిన గూఢచారి 2 చిత్రం నుంచి ఏదైనా అప్డేట్ వస్తుందేమో అని సినీ లవర్స్ చాలా రోజులుగా వెయిట్ చేస్తున్నారు. అయితే, తాజాగా ఈ చిత్రం నుంచి ఓ సాలిడ్ అప్డేట్‌ని అయితే మేకర్స్ అందించారు. గూఢచారి 2 చిత్ర రిలీజ్ డేట్‌ను వారు తాజాగా అనౌన్స్ చేశారు. 026 వేసవి కానుకగా మే 1న ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఇక ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ వారు కొన్ని పోస్టర్స్ కూడా రిలీజ్ చేశారు. ఈ సినిమాను వినయ్ కుమార్ సింగినీడి డైరెక్ట్ చేస్తుండగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమాలో వామికా గబ్బి, సుప్రియ యార్లగడ్డ, మధు శాలిని, ప్రకాశ్ రాజ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ సినిమాను టి.జి.విశ్వ ప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# 18 ఏళ్లకే మిస్ ఇండియా.. 61లోనూ తగ్గని గ్లామర్..

### ఆ హీరోయిన్ అందం ఎవర్‌గ్రీన్!



ఒకప్పుడు తమ అందం, అభినయంతో వెండితెరను ఏలిన సినీతారలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారుతున్నారు. అప్పట్లో యువతను, సినీ ప్రియులను ఉర్రూతలూగించిన తారలు ఇప్పుడు ఏం చేస్తున్నారు, ఎలా ఉన్నారని తెలుసుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అలాంటి వారిలో మీనాక్షి శేషాద్రి ఒకరు. మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లోని అత్యంత ప్రత్యేకమైన చిత్రం "ఆపద్బాంధవుడు" చిత్రంలో నటించిన మీనాక్షి.. ఆ సినిమాతోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఆమె అందం నేటికీ, 61 ఏళ్ల వయసులో కూడా ఏ మాత్రం తగ్గలేదని, అద్భుతమైన ఆకర్షణతో మెరిసిపోతున్నారని అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఈ నటి సన్నీ డియోల్, వినోద్ ఖన్నాలతో కూడా అనేక హిట్స్ అందించారు. 'ఆపద్బాంధవుడు'తో సౌత్ ఎంట్రీ మీనాక్షి శేషాద్రి ఎక్కువగా బాలీవుడ్‌లో పనిచేసినప్పటికీ, టాలీవుడ్‌లో ఆమెకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ఆపద్బాంధవుడు' సినిమాతో ఆమె తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఈ సినిమాలో చిరంజీవితో కలిసి నటించిన ఆమె నటన, ముఖ్యంగా 'ఔరా అమ్మకుచెల్లా' వంటి పాటల్లో ఆమె అందం, అభినయం నేటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాతో ఆమె దక్షిణాది ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు పొందారు. నేటి తరానికి ఆమె గురించి పెద్దగా తెలియకపో యినా, ఒకప్పుడు ఈ అందాల రాశి తన నటన, రూపంతో యువతను మాత్రమే కాదు, స్టార్ హీరోలను కూడా ఫిదా చేసిం ది. ఆమె తక్కువ సినిమాలు చేసినప్పటికీ, ప్రతీ పాత్రలో తనదైన ముద్ర వేసి మంచి గుర్తింపు పొందారు. బాలీవుడ్‌లో తిరుగులేని కెరీర్ మీనాక్షి శేషాద్రి బాలీవుడ్‌లో తన కెరీర్ ను అద్భుతంగా నిర్మించుకున్నారు. ఆమె కేవలం 18 ఏళ్ల వయసులోనే మిస్ ఇండియా పోటీని గెలుచుకుని అందాల రాణిగా వెలుగొందారు. 1982లో 'పెయింటర్ బాబు' చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసినా, 1983లో సుభాష్ ఘై దర్శకత్వం వహించిన 'హీరో' చిత్రం ఆమెకు గొప్ప గుర్తింపును తెచ్చిపెట్టింది. ఈ సినిమాలో ఆమె రిషి కపూర్‌తో కలిసి నటించి మెప్పించారు. ఆ తర్వాత ఆమె వెనుదిరిగి చూడలేదు. అనేక విజయవంతమైన చిత్రాల్లో నటించారు. వినోద్ ఖన్నాతో కలిసి ఆమె నటించిన 'జబ్ కోయీ బాత్ బిగడ్ జాయే' పాట నేటికీ శ్రోతల అభిమానాన్ని చూరగొంటోంది. 1996లో విడుదలైన 'ఘాతక్' ఆమెకు చివరి చిత్రం. సన్నీ డియోల్‌తో కలిసి నటించిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించి, ఆమె కెరీర్‌కు ఘనమైన వీడ్కోలు పలికింది. తన కెరీర్ పీక్‌లో ఉండగానే మీనాక్షి ఒక వ్యాపారవేత్తను వివాహం చేసుకుని నటనకు గుడ్‌బై చెప్పారు. ప్రస్తుతం, ఆమె సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ తన ఫోటోలతో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. తన వయసుకు తగ్గకుండా ఆమె అందాన్ని పదిలపరుచుకోవడం పట్ల అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999